

# పట్టు పరికిణీ

— మణి నవకాంత్

చంద్రం మాష్టారు స్కూలు కాంపౌండులోకి అడుగు పెడుతూనే ముక్కు పొడి ఎగపీల్చి - హచ్చ్..... అంటూ భళ్ళున తుమ్మి స్కూలు పాకల మధ్యవున్న విశాలమైన ఖాళీ స్థలం దగ్గరికి వచ్చారు. అక్కడ గుంపులు గుంపులుగా పిల్లలంతా గుమికూడారు.

అందరికీ ఏదో తెలియని ఆనందం. ఉత్సాహం కొట్టుమిట్టాడుతోంది.

మకర సంక్రాంతి రాబోతోందంటే ఆ స్కూలు కొత్త పెళ్లికూతురిలా ముస్తాబౌతున్నట్లే. పైగా ఆ స్కూలుకి ఓ ప్రత్యేకత వుంది. అది చంద్రంగారి వల్లే వచ్చిందని చెప్పాలి.

అదిగో వారు రావటంతోనే పిల్లలంతా కేరింతలు.... ఒకటేగోల చప్పట్లు... 'మాష్టారొచ్చేశారు....... వచ్చేసారంటూ...'

ఆయన చిన్న గట్టు మీద నించొని పిల్లలనుద్దేశించి ప్రసం గిస్తున్నారు.

"పిల్లలూ...! మీరు గోల చెయ్యకుండా మంచివాళ్లని పించుకోవాలి... హచ్చ్..."

పిల్లలంతా ఈలలు వేసేశారు, తెలుగు పంతులుగారు లయబద్ధంగా తుమ్మటంతో.

సంక్రాంతిని పురస్కరించుకొని - స్కూలుని అందంగా అలంకరించటంపై ఆయన సుదీర్ఘ ప్రసంగం ప్రారంభమైంది.

ఆ హైస్కూలు వూరి చివర చెరువు ప్రక్కన పూరి పాకల్లో వుంది. పూరి పాకలు క్లాసు రూములయితే దానికి ఆనుకొని ఆ ప్రక్కగా వున్న షెడ్డు ఆఫీసు రూం..... మాష్టార్ల విశ్రాంతి రూం..... లోపల హెడ్ మాష్టారి రూం వున్నాయి.

ఏ చిన్నపండగ వచ్చినా ఆ స్కూలుని పెళ్లి మండపంలా అద్భుతంగా అలంకరించాలని తెలుగు పంతులుగారికి మహాసరదా.....

అందునా సంక్రాంతి సంబరాలేమో - మొత్తం పిల్లలందరికీ పనే. ఆడపిల్లలైతే ఆవుపేడతో అలికి ముగ్గులెయ్యటం..... మగ పిల్లలందరూ జట్టుగా చేరి ఆడవాళ్లకి పోటీగా స్కూలు గోడలన్నీ దులిపి జెండాలవీ అంటించటం వగైరా... ఎవరి క్లాసురూంకి వాళ్లు పోటీపడి అందంగా చెయ్యాలని తపన పడేవాళ్లు.

బాగా అందంగా వున్న క్లాసురూంకి చంద్రంగారు ప్రైజులు కూడా ఇచ్చేవారు.

ఆయన ఉపన్యాసం పూర్తవటంతో - చదువు అబ్బకపోయినా గిదువు అబ్బుతుందన్నట్టు బాధ్యతలు పిల్లల మీద పడ్డాయి. పిల్లల్లో కోలాహలం మొదలైంది.

"చూడండి మా క్లాసురూం ఎలా చేస్తామో...." అంటూ ఒకరి కొకరు పోటీలు పడి మాట్లాడుకున్నారు.

లలిత ముగ్గులు పెట్టడంలో స్కూలుకి ఫస్టు.... చదువులో కూడా. అందుకే లలిత ఏ సెక్షనులో వుంటే ఆ సెక్షనుకి ఫస్టు ప్రైజ్ వచ్చేది. అది తొమ్మిదవ తరగతి - బి సెక్షన్.

మిగతా క్లాస్‌మేట్స్ రామలక్ష్మి, రేణుక, గీతిక మిగతా పిల్లలందరితో పాటూ లలిత కూడా క్లాస్ రూంకి వచ్చింది.

మగ పిల్లలంతా స్కూలు బూజులు దులపటం మొదలెట్టారు - బల్లలవీ సర్దుతున్నారు.

రేణుక లలిత దగ్గరికి వచ్చింది. ఈలోగా రామలక్ష్మి, తదితరులు వచ్చారు.

"మా ఇంటికి నా కొత్త బట్టలు చూడ్డానికొచ్చినట్టు వద్దువుగానీ" అంది రామలక్ష్మి.

ఆ మాట విన్న గీతిక, "కొత్త బట్టలంటే గుర్తొచ్చిందే.... మాడాడీ నాకు పంజాబీ డ్రెస్ - చుడిదార్ తీసుకున్నారు. ఏమేవ్.... రేణుకా.... నువ్వేం కుట్టించుకున్నావే?"

"మామూలే.... మా నాన్నగారెప్పుడూ నాకు సంక్రాంతి బట్టలంటే పట్టు పరికిణీ, జాకెట్, నైలెక్స్ వోణీ తీసుకొస్తారే.... ఒక్కో ఏడాది ఒక్కో రంగ నుకో.." ఉబ్బిపోయి ఉత్సాహంగా అంది రేణుక.....

మౌనంగా వాళ్ల సంభాషణ వింటోంది లలిత. మోచెయ్యి బెంచికి ఆన్చి బుగ్గ మీద వేలు పెట్టుకొని దిగులుగా కూర్చుంది.

అందరూ కొత్త బట్టల గురించి కొత్త కొత్తగా మాట్లాడుకుంటుంటే ఏ సంక్రాంతికీ కూడా కొత్త బట్టలకి నోచుకోని లలిత ఈ ఏడాది ఎలాగైనా బట్టలు కుట్టించి పెట్టమని తండ్రిని అడగాలని నిశ్చయించుకొంది.

❀ ❀ ❀ ❀ ❀

సూరి శాస్త్రి బయట వరండాలో కూర్చున్నారు. ప్రక్కనే భార్య నారాయణమ్మ బియ్యంలో రాళ్లు ఏరుతోంది. మధ్య మధ్యలో ఒక్కో మట్టి గడ్డ నోట్లో వేసుకుంటోంది. అది చూసిన శాస్త్రిగారు,

"ఒసేవ్! మట్టి గడ్డలు తినకే.... రక్తం విరిగిపోతుంది... వళ్లు పాలిపోతుంది."

"లేచిం దగ్గర్నుండి నా ఆరోగ్యం గురించే మీ శ్రద్ధ తప్పితే అబ్బాయి రాసిన వుత్తరానికి మీరు శ్రద్ధ చూపించరేమిటండీ? ఉత్తరం రాసి ఇవాళ్టికి వారం రోజులవుతోంది."

"ఎలా జరిగేది అలా జరుగుతుందే... వాడు చదివేది డాక్టరు కోర్సు, తాడో పేడో అమ్మయినా వాడికి డబ్బు పంపకుండా వుంటానా?... తప్పదుకదా.. పైగా నాకు శ్రద్ధ లేదంటున్నావ్... బాగుందే... నీకు ఆరోగ్యం పాడవుతుందని నా బాధ తప్పితే మరొకటి కాదు కదా?"

"అబ్బా తినను లెండి... ఇక వూరుకోండి." అంటూ చేట తీసుకొని లేవబోయింది.

"అమ్మా" అంటూ లలిత వచ్చింది.

"ఏవిటే... స్కూలు అప్పుడే విడిచిపెట్టేశారా? పుస్తకాలేవీ?"

"అదీ..... అదీ..."

"ఏంటది..."

"మరేమో స్కూల్లో పండగ డెకరేషన్‌కి ముగ్గులు వెయ్యమన్నారు"

"నీకు వచ్చుగా..... వెయ్యి."

"అది కాదమ్మా....."

"మరి ఏమిటే.... ఏవిటో నాకు చెప్పందే ఎట్లా తెలుస్తుంది చెప్పు"

"అమ్మా! పండగకి మా తోటి ఫ్రెండ్స్ అంతా కొత్త బట్టలు కుట్టించుకుంటున్నారు. నాకు కూడా.." చిన్నగా తల్లి దగ్గర గొణిగింది లలిత.

"ఏవిటమ్మా.... ఏమేవ్.... ఏవిటిటా?...."

"ఏమో! అదేదో మీరే అడగండి మీ కూతుర్ని! చెప్పవే.... నా దగ్గర గొణగటం కాదు..." కూతుర్ని చూసి అంది నారాయణమ్మ

"చెప్పమ్మా....."

"నాన్నగారూ.... మరీ...... పండగకి కొత్త బట్టలు తొడుక్కోవాలని వుంది నాన్నగారూ......"

"అన్నట్టు లలితా - నీకు చెప్పటం మరిచానమ్మా.. ఇప్పటివరకూ మీ అమ్మ దానిగురించే రాద్ధాంతం చేస్తూందనుకో..... ఆ.... అన్నయ్య డబ్బు పంపమని చెప్పి లెటరు రాశాడు చూశావుకదా.... నిన్ననే వాడికి మనీ ఆర్డరు చేసేశానమ్మా... ప్రస్తుతానికి డబ్బు నిండుకుందమ్మా.... రాగానే నీకు కోరిన బట్టలు కొంటాను...."

"నాన్నా.... డబ్బొచ్చినప్పుడు సంక్రాంతి మళ్లీ రాదుకదు నాన్నా"

"నాకు తెలుసమ్మా.... కానీ ఏంచేయను.... వాడికి డబ్బు పంపటానికే నానా తంటాలు పడ్డాను...."

"నాన్నా.... పోనీ నా దగ్గర నేను దాచుకొన్న డబ్బుంది. అందులో కొంచెం డబ్బు వేసి కొత్త బట్టలు కొనండి నాన్నా! నా ఫ్రెండ్స్ అంతా కొనుక్కున్నారు నాన్నా!"

"అమ్మా... వాళ్లంతా వసతులున్నవాళ్లు.... వాళ్లతో మనం పోటీపడగలమా చెప్పు! అన్నయ్యకి ఈ సంవత్సరంతో డాక్టరు కోర్సు పూర్తవుతుంది. ఈ హౌస్ సర్జన్ అయిపోయిందంటే వాడెక్కడో చోట డాక్టరుగా చేస్తాడనుకో. మన కష్టాలన్నీ తీరిపోతాయి. అప్పుడు నీకొక్క కొత్త బట్టలేంటమ్మా.. ఎంచక్కా..... నగలు కూడా చేయిస్తా.... సరేనా...."

"అలాగే నాన్నా...." మనసుని సరిపెట్టుకొని బయల్దేరింది.

"ఎక్కడికమ్మా?"

"స్కూల్లో ముగ్గులు వేయాలి నాన్నా.... అంతా నా కోసం ఎదురు చూస్తుంటారు" అంటూ స్కూలు వైపు దారితీసింది లలిత.

❀ ❀ ❀ ❀ ❀

డాక్టరు కోర్స్ పూర్తయి పట్టా పుచ్చుకొన్న లలిత అన్నయ్య ఒక పెద్ద వ్యక్తి దృష్టిలో పడ్డాడు. అతగాడి కూతురు కూడా డాక్టర్ పట్టా పుచ్చుకొంది. ఆయన కూడా పేరు మోసిన డాక్టరే కావటంతో ఆయన కూతుర్ని పెళ్లి చేసుకొని ఇల్లరికం వెళ్లిపోయాడు లలిత అన్నయ్య. ఇంతా కష్టపడి పెంచి చదివించిన కొడుకు ఆసరా అవుతాడనుకొంటే ఆలన చూడటం లేదు సరికదా కనీసం పలకరించటానికి కూడా రావటం లేదు.

రాకపోతే పోయె..... కనీసం తండ్రి చదివించటానికి చేసిన అప్పులు కూడా తనకు సంబంధం లేదన్నాడు. దాంతో కొడుకు చేసిన పనికి సూరి శాస్త్రికి ప్రాణం పోయినంత పని అయింది. ఎప్పుడైతే కొడుకు ఎడమొహం పెట్టి తప్పుకున్నాడో అప్పుల వాళ్లు బాకీలు తీర్చమంటూ ఎగబడ్డం మొదలెట్టారు.

వాళ్లకి నచ్చ చెప్పి పంపటం కష్టతరమౌతోంది.

నిన్నటి మొన్నటి బాకీలు కావవి. అయిదు సంవత్సరాల క్రితంవి. శాస్త్రికి వున్న రెండెకరాల భూమి కౌలుదారికిస్తే ఆ వచ్చే సొమ్ము కుటుంబ పోషణకి సరిపోతుంది. తనకి చిన్నతనం నుండి మసలిన ఉద్యోగం ద్వారా వచ్చే రాబడి స్వల్పం మాత్రమే. స్టాంప్ వెండర్‌గా దస్తావేజులు అమ్మే వ్యక్తిగా ఊరంతా పేరున్నా సొంత ఇల్లంటూకూడా ఏమీ సంపాయించుకోలేక పోయాడు. ఇప్పుడు కొడుకుని డాక్టర్ని చేసేప్పటికి ఉన్నపొలం కూడా ఉంటుందా ఊడుతుందా అనే పరిస్థితికి వచ్చింది.

సూరి శాస్త్రికి ఉన్న రెండెకరాల పొలం నీటి వసతి లేని పొలం. అందుకే ఆ పొలం కూడా అమ్మబోతే అడివి కొనబోతే కొరివి అన్నట్టుగా వుంది.

ఇప్పుడు ఆ పొలం బేరం పెట్టినా అమ్మేక శాస్త్రికి చేసిన బాకీలకి గానూ చెల్లిపోగా ఇంకా బాకీ వుండే పరిస్థితే కానీ మిగులేం కన్పించదు.

గత్యంతరంలేని పరిస్థితిగా వుంది అతని స్థితి.

ఒక్క సంవత్సరం కాలంలో ఎంత మార్పు. చేతికి అందొచ్చిన కొడుకు చేజారిపోతే అంతేమరి!

సంధ్యావందనం చేస్తున్నారు శాస్త్రి.

బాకీల వాళ్లు వాకిట్లో కొచ్చి ఒకటే గోల 'ఇస్తావా.... ఛస్తావా' అంటూ. సంధ్యా వందనం ముగించి వచ్చిన శాస్త్రి, బాకీల వాళ్లతో "చచ్చినా మీ బాకీ తీర్చే చస్తాలెండి...." ప్రమాణం చేస్తుంటే చూడనే చూసింది లలిత. తొమ్మిది పాసై పదిలోకి వచ్చిందేమో ఇప్పుడిప్పుడే కుటుంబ బాధ్యతలు పోటీ పడుతున్నాయ్, ఆమె చిన్నారి మనసుపై దాడిచేస్తూ.

❀ ❀ ❀ ❀ ❀

చంద్రంగారి దయవలన ఆ హైస్కూలు స్వరూపమే మారిపోయింది. రిటైర్ కాబోతున్న సందర్భంగా ఏదో ఒక మంచిపని చేయాలని ఆయనకు అనిపించింది. అందుకే - పూరిపాకల్లో పిల్లలు చదువుకోటానికి ఇబ్బంది పడుతున్నారని - వర్షాలకి తడిసి అవస్థపడుతున్నారని - క్లాసురూంలకి షెడ్లు నిర్మాణానికై ధనసేకరణ చేయ సంకల్పించి ఒక జమీందారుని కలిశారు. ఆయన సంతోషంగా షెడ్లు నిర్మాణానికి ధనసహాయం చేశారు.

చంద్రంగారిని స్కూలు స్టాఫ్, పిల్లలతో పాటూ ఊరి ప్రజలందరూ కూడా ఘనంగా సన్మానించారు. రిటైర్ అయిపోతోన్న సందర్భంగా, ఆ ఆఖరి రోజున కూడా ఆయన సన్మానసభలో ప్రసంగిస్తూ, పిల్లల మనసు వెన్నలాంటిదని - వారిని గాయపరచకుండా సౌమ్యంగా సహృదయంతో ధైరదీయాలని అన్నారు. రేపటి నుండి స్కూలుకి చంద్రం మాష్టారు రారని ఏడ్చేశారు కొందరు పిల్లలు. అలా పిల్లలందరి దృష్టిలో చెరగని ముద్రగా గుర్తుండిపోయారు.

పూరి పాకల స్థానే పక్కా క్లాసురూములు ఏర్పడటంతో, అందునా చంద్రంగారు లేకపోవటంతో స్కూల్లో ఏ ఫంక్షన్ జరిగినా పిల్లలు ఏమంత ఉత్సాహం చూపటం లేదు.

కొందరు పిల్లలకైతే మట్టినేల పోయి క్లాసురూంలు శుభ్రంగా వుండటంతో మహదానందంగా వుంది. ఆడపిల్లలకైతే చాలా సంబరంగా వుంది. స్కూలు గదులన్నీ అలికే పని తప్పిందని.

అన్ని పండుగలకి, అన్ని ఫంక్షన్లకి వాళ్లకి ఆనందంగా వుంది కానీ అదిగో రాబోతోంది సంక్రాంతి. వాళ్లకి దిగులు ప్రారంభమైంది.

పోయినేడాదైతే పోటీలుపడి అలికామని, మగాళ్లతో బకెట్లకి బకెట్లుపేడ తెప్పించుకున్నామని సరదాయే లేకుండా పోయిందని అనుకున్నారు.

లలిత ఫ్రెండ్స్ రేణుక, గీతిక, రామలక్ష్మిలకైతే స్కూల్లో పోటీలు లేకపోవటం, స్కూలు అలంకరణ లేకపోవటం, చంద్రం మాష్టారు లేకపోవటంతో వాళ్లంతా ఇళ్లదగ్గరకూడా కనీసం సంక్రాంతి గొబ్బెమ్మలు పెట్టుకోవటం మానేశారు.

అంతా క్లాసుకి వచ్చారే కాని ఏదో నిరుత్సాహం. మగవాళ్లకైతే పేడ ఇబ్బంది తప్పిందని చాలా సంతోషంగా వుంది. శ్రీనివాస్, బుజ్జిలు, రేణుక, గీతిక, రామలక్ష్మి, లలితల దగ్గరికి వచ్చారు.

"చూడండి..... ఇక మీరు అలకటాలు కడగటాలు ఇళ్లదగ్గర పెట్టుకోండి మాకైతే హాయిగా వుంది" అన్నాడు బుజ్జి గీతికతో.

"మాకు ఇంటి దగ్గర అలికే ఖర్మ కడిగే ఖర్మ ఏం పట్టలేదు. మాకు పాలేర్లున్నారు" అంది గీతిక.

"మాకైతే పండగొస్తే మా అవ్వుంది... మమ్మల్ని చీపురు పుల్లకూడా ముట్టనివ్వదు తెల్సా. ఇంచక్కా ప్రతీ ఏడాది సంక్రాంతికి మేం పట్టు పరికిణీ, జాకెట్ వోణీ వేసుకొని జాలీగా తిరగటమే...." అంది రేణుక.

"పట్టు బట్టలు కొత్త బట్టలు ఎవరు వేసుకోరూ? మీకేనా పెద్ద గొప్పా?... ఆఖరికి ముష్టివాడు కూడా పండగపూట కొత్త బట్టలు తొడుక్కుంటాడు. నాకెప్పుడు పడితే అప్పుడు లెక్క లేనన్ని కొత్త బట్టలు తీస్తారు మాడాడీ మమ్మీ" అన్నాడు శ్రీనివాస్ రేణుకతో.

"ఎవరెన్ని అనుకున్నా పండగపూట కొత్త బట్టలు తొడుక్కుంటేనే అందరికీ అందంగా వుంటుంది. అంతేగానీ పండగపూట పాతగుడ్డలు చిని గిన గుడ్డలు తొడుక్కుంటే సంవత్సరం అంతా చిరిగినవే వుంటుంది" అంది రామలక్ష్మి.

వాళ్లంతా అలా ఉబుసుపోకకు కొత్త బట్టల గురించి మాట్లాడుకుం టుంటే వాటినెప్పుడో మరిచిపోయిన లలిత నిర్లిప్తంగా కూర్చుంది.

వాళ్లంతా కలిసి పండగనాడు గుడికి వెళ్దామనుకున్నారు అంతా ఒకే రకం పట్టు పరికిణీలు తొడుక్కుని సరదాగా వెళ్దామనుకున్నారు. లలితని కూడా రమ్మన్నారు.

"నేను రాను" అని లలిత ఖచ్చితంగా వాళ్లతో చెప్పేసి ఇంటికి వచ్చే సింది.

"ఇదెప్పుడూ ఇంతే! సరదాకి ఎప్పుడూ కలవదు.... పోన్లే మనం ముగ్గురం గుడికి వెళ్లొచ్చేద్దామే" మూతి తిప్పుకుంటూ గీతిక రామలక్ష్మితో చెపుతుంటే తల వూపటం రేణుక వంతయింది.

❀ ❀ ❀ ❀ ❀

నిశీధి.........

చిరుదీపం వెలుతురులో ఆలోచనల మయంతో తలమునకలవుతోంది ఒంటరిగా గదిలో పడుకొన్న లలిత.

రెప్పవాల్చిందే కానీ నిద్రరావటంలేదు.

గదినిండా చీకటి పరుచుకున్నా, ఆమె మనసు నిండా దిగులు పేరు కొన్నా దానికి కారణం పరిస్థితులే!

ఎంత కట్టడి చేద్దామనుకొన్నా - ఆపకుండా మనసు గతం వైపు దారి తీస్తోంది.

తన కళ్లలో వెలుగుతోన్న వెలుతురు ఈనాటిది కాదు అది ఏనాటిదో.... అంతా సంక్రాంతి పండగకి పట్టుపరికిణీల జిగిజిగిలతో ధగధగలతో హుషా రుగా రోడ్ల వెంబడి నడుస్తూంటే వాళ్లని చూస్తూ గడపటమే అలవాటైపోయింది.

తనూ అందరిలా హుషారుగా పట్టు పరికిణీ, జాకెట్, వోణీ, జడకుప్పెలు పెట్టుకొని సంతోషంగా తిరగాలని కోరుకొంది. కానీ ఆ అదృష్టం తనకి లేదనుకొంది.

'ఆ ఏడాది బాగా గుర్తు..... వ్యక్తురాలయిన మొదటి సంవత్సరం... సంక్రాంతి పండగకి నాలుగు రోజులుందనగా అమ్మకి జబ్బు చేసింది ఆ బాధతో వుండిపోయారు. ఆ తర్వాత క్రిందటే దాది - అన్నయ్య చదువుకని డబ్బు పంపాల్సి వచ్చింది. ఈ ఏడాది అప్పులవాళ్లతో బాధలు పడ్తున్నారు. 'అయినా నారాతకానీ ఎవర్ని అని ఏం ప్రయోజనం?' పట్టు బట్టలు కావా లని కోరుకుంటే వచ్చేస్తాయా?... నాకు అదృష్టం వుంటే ఎప్పుడో వచ్చేవి. అందుకని అడిగి నాన్నగారిని బాధ పెట్టకూడదు. అయినా వాళ్లంతా నన్ను దెప్పి పొడుస్తున్నారనే గదా నాకు బాధ. నాన్నగారు చెప్పినట్టు వాళ్లంతా వసతులున్నవాళ్లు. రేణుకా వాళ్లనాన్నగారు ఆఫీసర్, రామలక్ష్మి వాళ్ల నాన్నగా రేమో లక్షాధికారి, గీతికకి అసలే గొప్పలెక్కువ - వాళ్ల నాన్నగారేమో కోటీశ్వ రుడు. వాళ్లతో పోటీ పడటం నా పిచ్చి కాకపోతే మరేమిటి.....? అయినా ఏంటిట ఈ ఒక్క సంవత్సరమేగా వాళ్లతో పోరు. ఈ ఏడాదితో 10వ తరగతి అయి పోయిందంటే ఇంక వాళ్లు దెప్పుతారన్న బాధా వుండదు.... కొత్త బట్టలు కావాలి పట్టు పరికిణీ కావాలీ అన్న ఆశా ఉండదు....' మనసుని కఠినం చేసుకుంటూనే నిద్రలోకి జారుకుంది లలిత.

❀ ❀ ❀ ❀ ❀

సంధ్యావందనం ముగించిన సూరిశాస్త్రి తడి బట్టను దండెం మీద ఆరేస్తూ - యధాలాపంగా పెరట్లో అటువైపు తిరిగి బట్టలు ఆరేస్తున్న లలితని చూశారు. చిరిగిన జాకెట్ కనపడకుండా ఓణీతో కప్పుకోవటం గమనించారు. అక్కడ్నించి నెమ్మదిగా వరండాలోకి వచ్చి కూర్చున్నారు.

కూతుర్ని అలా చూసిన ఆయనకి చాలా బాధ కలిగింది. 'ప్రతీ ఏడాది ఈసారి బట్టలు కావాలనీ - పట్టుపరికిణీ కుట్టించమని మారాం చేస్తుండేది. ఈసారి అడగటం లేదు... కుట్టించలేని అసమర్థుడినని తెలిసి వూరుకుండి వుంటుంది. ఎంతటి ఔన్నత్యం వుంది తన కూతురుకి....'

తెలీకుండానే ఆయనకి కళ్లవెంబడి కన్నీరు కారేయి అవి తుడుచు కున్నారు.

లలిత వ్యక్తురాలయిన దగ్గర్నుండి ఇప్పటి వరకూ ఆయన ఓ నగ చేయించటంగానీ ఏదైనా సొమ్ము బేంక్‌లో ఆమె పేర వేయటం గానీ చేయ లేదు. అన్నిటికీ అవరోధం... కొడుకు డాక్టర్ చదువు అయితే... వాడెటూ గొప్పవాడౌతున్నాడు... అన్నికష్టాలు తీరిపోతాయనుకున్నారు గానీ సంసారం ఇలా నడిరోడ్లో కొచ్చేస్తుందని కలలో కూడా ఊహించలేదు.

వయసుకి వస్తోన్న కన్న కూతురుకి.... ఏమీ చెప్పుకోలేక పోతున్న కూతురుకి కన్న తండ్రిగా ఏమీ చేయలేక పోయాడు. వేలకి వేలు గుప్పించి తాహతులేకున్నా అప్పులు చేసి వాడ్ని అంతవాడ్ని చేస్తే వాడు అంత పనిచేసి విడిచి పెట్టి వెళ్లి పోయినందుకు వాడి మీద కోపం కలిగింది. తన మీద తనకే అసహ్యం వేసింది.

తనకి బాగా గుర్తు.... తల్లి తండ్రులు అనారోగ్యంగా వున్న కారణంగా తనకి ఆరోజుల్లో గోల్డ్‌మెడల్ స్కూల్లో బహుమతిగా ఇచ్చినా, పై చదువులకి వెళ్లకుండా - ఆ వ్యవసాయమే చేసుకుంటూ తల్లి దండ్రుల్ని కాపాడేడు. తనకి పుట్టిన కొడుకు తనలాగే కుటుంబాన్ని కాపాడతాడని కొండంత ఆశ పెట్టుకొంటే అడియాశల పాలు చేశాడు.

కూతురుకి తీరనిలోటు చేశానన్న బాధ అయన్ని నిలువనీయలేదు. వెంటనే పట్నం బయలుదేరారు సూరిశాస్త్రి.

ఇవ్వాళెందుకో లలితకి స్కూలుకి వెళ్లాలనిపించలేదు. తల్లి అడగనే అడిగింది.

"లలితా! రేపటి నించీ ఎటూ సంక్రాంతి సెలవులు.... ఈ ఒక్కరోజూ వెళ్లలేదంటే...."

"వద్దమ్మా! నన్ను బలవంతం చెయ్యకు...... కొంచెం తల నొప్పిగా వుంది" అంది లలిత.

ఆమె ఉద్దేశ్యం స్కూలుకెడితే అంతా దెప్పిపొడుస్తారని. అందుకే అలా చెప్పేసింది.

పట్నం నించి తిరిగివస్తూ లలితకి ఆమె కోరిన వంగపండు రంగు పట్టు పరికిణీ, జాకెట్, దానిమీదకి మేచింగ్ బంగారు రంగు ఛాయవోణీ కష్టపడి వెతికి మరీ తీసుకొచ్చాడు. ఆ పార్శిల్ తీసుకొచ్చి కూతురి చేతిలో పెట్టాడు.

"ఇదేంటినాన్నా..."

"తీసి చూడమ్మా..." తండ్రి అంటుండగా - లోపలి గదిలోంచి బయటి వరండాలోకి తల్లి వస్తూనే...

"ఏమండీ చూశారూ! అమ్మాయి ఇవ్వాళ బడికి ఎగనామం పెట్టింది. మీరైనా దాన్ని కాస్త వెళ్లమని చెబుదురూ...." అంది.

"వెడుతుందే... నేచెపుతాగా..... ఆ.... నువ్వు కూడా ఇటొచ్చి చూడు ఏం తెచ్చానో" అన్నారు.

పార్శిల్ విప్పి తీసింది.

ధగ ధగ మంటూ మెరిసేయి పట్టు బట్టలు.

"నాన్నా!"..... ఆమెలో వెయ్యి కోట్ల కాంతి వెలుగులు.

ఆ తండ్రికి కొండంత ఆనందం...

"ఎంత బావున్నాయండీ... ఈ బట్టల్లో మనమ్మాయి సాక్షాత్తు లక్ష్మిలా వుంటుందండీ....." అంది తల్లి.

"అవునే..." ఇంకాయనకి మాటలు రావటం లేదు.

ఆ బట్టలని వంటి మీద వేసి చూసుకొంటూ ఆనందంలో అలా పరి గెడుతూ గదిలో అద్దం దగ్గరికి వెళ్లింది లలిత

బీరువా తలుపు తెరుస్తూ అద్దంలో చూసుకొంది. ఎంతో మురిసిపోయింది. ఫ్రెండ్స్ అందరి దగ్గరికీ వెళ్లి గొప్పగా చెప్పాలనుకొని ఉబలాటపడింది. వెంటనే ఆ కొత్త బట్టల్ని మడిచి బీరువాలో పెడుతూ పైరాక్ అద్దాల కేస్‌లో

వున్న భరిణి వైపు చూసింది.

అది ఖాళీగా వుండటంతో దృష్టి దాని మీద పడింది.

దానిలో ఎప్పుడూ వుండే గోల్డ్‌మెడల్!

అది ఏమైంది?.... ఆమెలో ఎన్నో ఆలోచనలు.

ఈ బట్టలు ఎక్కడ్నించి వచ్చాయి. ఈ పరిస్థితిల్లో ఆయనకి ఇంత డబ్బెక్కడిది...

అదే గనుక నిజమైతే తను తట్టకోలేదు. ఉండబట్టలేక వెళ్లి తండ్రిని అడిగేసింది.

"నాన్నా! ఇప్పుడెందుకు నాన్నా బట్టలు... మన పరిస్థితి కూడా బాగో లేదు కదా!"

"ఎవరో చేస్తారని నమ్మి... కన్న తండ్రిగా నీకు చెయ్యాల్సిన బాధ్యత నేను చేయలేదమ్మా... అదే నే చేసిన పెద్ద తప్పు...."

"నాన్నా!....." ఆమెకి కన్నీళ్లు ఆగటం లేదు.

"మూడేళ్లుగా నువ్వు కోరుతుంటే నేను లెక్క చెయ్యలేదమ్మా... ఇప్పుడు ఎప్పటినుంచో దాచుకొన్న 170 రూపాయలు పుస్తకంలో పెట్టుకొని తీసుకెళ్లింది.

ఆ వూర్లోనే వున్న బట్టల షాపులోకెళ్లి బట్టలుకొని తీసుకొంది. స్కూలుకి వెళ్లకుండా ఇంటివైపు దారి తీసింది.

శాస్త్రి వరండాలో కూర్చున్నారు. భార్య నారాయణమ్మ ఆకు కూర తరుగుతోంది. అప్పుడే తిరిగి వస్తున్న కూతుర్ని చూసి,

"ఏమిటే.... స్కూలు లేదా?" అంది తల్లి

"అది కాదమ్మా...."


"ఏమైందమ్మా....." అన్నారు శాస్త్రి.

"నాన్నగారూ...... నా దగ్గర అప్పుడప్పుడూ మీరిచ్చిన డబ్బులున్నాయి కదా.... అవి పెట్టి మీకు పంచె, అమ్మకు చీరె తీసుకున్నాను నాన్నగారూ...." అంటూ పార్శిల్ ఆయన చేతికిచ్చింది.

శాస్త్రిగారు తన తొడపై చిరిగిన పంచెను చూశారు. కూతుర్ని చూశారు.

"నాన్నా... బయట తిరిగే మీరు చులకనవటం నాకిష్టం లేదు...." అంది లలిత.

## 2000 సం॥ ఒలింపిక్స్ సిడ్నీలో.....



**2000 ఒలింపిక్స్ కోసం పోటీ పడ్డ దేశాల కళా ఖండాలు. ఈ కళాఖండాలు ఒలింపిక్ మ్యూజియంలో ఉన్నాయి.**

రెండు వేల సంవత్సరంలో జరిగే గ్రీష్మ కాల ఒలింపిక్ క్రీడలు ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరుగుతాయి. మొనాకో దేశంలోని మాంటెకార్లో నగరంలో జరిగిన అంతర్జాతీయ ఒలింపిక్ కమిటి సమావేశంలో జరిగిన ఓటింగ్‌లో సిడ్నీ రెండు ఓట్ల తేడాతో చైనా రాజధాని బీజింగ్‌ను ఓడించి 2000 వేసవి ఒలింపిక్ నిర్వహణ అర్హత సాధించింది. ఈ పోటీలో మొత్తం అయిదు నగరాలు పాల్గొన్నాయి. ఇందులో సిడ్నీ బీజింగ్‌లతో పాటు జర్మనీ రాజధాని బెర్లిన్, టర్కి రాజధాని ఇస్తాంబుల్ , బ్రిటన్‌లోని మాన్ ఛెస్టర్ నగరాలు ఉన్నాయి. 1990లో ఆసియా క్రీడలను దిగ్విజయంగా నిర్వహించిన బీజింగ్ నగరం 2000 ఒలింపిక్ క్రీడల నిర్వహణకై గట్టి ప్రయత్నం చేసింది. ఒక దశలో ఆసియాలోని బీజింగ్ నగరానికే 2000 ఒలింపిక్ అవకాశం లభిస్తుందని అంతా భావించారు. కాని అదృష్టం సిడ్నీ నగరానికి దక్కింది. పట్టు విడవని బీజింగ్ 2004 సంవత్సరంలో జరిగే ఒలింపిక్స్ కోసం ప్రయత్నాలు ఇప్పటి నుంచే ప్రారంభించింది. ఆసియా ఖండంలో ఇంతవరకు 1964 టోకియో (జపాన్)లో, 1988లో సియోల్ (దక్షిణ కొరియా)లో ఒలింపిక్ క్రీడలు జరిగాయి.

ఇంతవరకు వేసవి ఒలింపిక్స్ నిర్వహించిన నగరాలు 1896లో ఏథెన్స్ (గ్రీస్), 1900లో ప్యారిస్ (ఫ్రాన్స్), 1904లో సెయింట్ లూయిస్ (అమెరికా), 1908లో లండన్ (బ్రిటన్), 1912లో స్టాక్ హెూమ్ (స్వీడన్), 1920లో యాంట్‌వెర్ప్ (బెల్జియం) 1924లో ప్యారిస్, 1928లో ఆమ్‌స్టర్‌డాం (నెదర్‌లాండ్స్) 1932 లో లాస్ ఏంజిల్స్ (అమెరికా), 1936 లో బెర్లిన్ (జర్మనీ), 1948లో లండన్, 1952లో హెల్‌సింకి (ఫిన్‌లాండ్) 1960లో మెల్‌బోర్న్, స్టాక్‌హెూమ్ (ఆస్ట్రేలియా, స్వీడన్), 1956లో రోమ్ (ఇటలీ), 1964లో టోకియో, 1968లో మెక్సికో సిటి(మెక్సికో), 1972లో మ్యూనిక్ (జర్మనీ), 1976లో మాంట్రియల్ (కెనడా), 1980లో మాస్కో (రష్యా), 1984 లాస్ ఏంజిల్స్ (అమెరికా), 1988లో సియోల్ (దక్షిణ కొరియా), 1992 బార్సిలోనా (స్పెయిన్).

-హసీమున్ కుబ్రా

**అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ చిహ్నం**

అలా జరగకూడదు. ఇక నించి అలా జరగనివ్వనుకూడా... నీసంతోషం కంటే మాకు కావాల్సిందేముందమ్మా..."

ఆయన మాట్లాడుతూ చిరిగిన పంచెను చొక్కాతో కప్పుతూండటం గమనించింది లలిత.

"నాన్నా!... పండుగ లెప్పుడు పడితే అప్పుడొస్తాయి. పోనీ బట్టలు ఈ పండగకి కాకపోతే వచ్చే పండగకి తీసుకుంటాం. అందుకని.... డబ్బులేని సమయంలో..." బాధగా అంది లలిత.

"లేకపోలేదమ్మా.... నేను అప్పుచేసి తేలేదు. నా కృషికి బహుమతిగా ఆనాడిచ్చిన బంగారు పతకాన్ని కొరవు పెట్టి తెచ్చాను. రేపు పంటలో డబ్బొచ్చాక దాన్ని విడిపించేస్తాను. నువ్వేం దిగులు పడకు" అన్నారు శాస్త్రి

"నాన్నా...." అంటూ ఏదో చెప్పేంతలో....

"ఊరుకోమ్మా... మీ నాన్నగారు సంతోషం కొద్దీ తెచ్చారు... అంతేకదా.... కాదనకు..." అంది తల్లి.

"ఆఁ.... లలితా! ఏవిటివ్వాళ స్కూలుకి వెళ్లనన్నావుట?" అన్నారు శాస్త్రి.

"ఇదిగో బయలుదేరుతున్నా నాన్నగారూ...." అంటూ వెళ్తూ తన దగ్గర

"అది మీ కూతురండీ....." చిరుగు కనపడకుండా ఆ పంచెను సరి చేస్తూ అంది తల్లి.

"అమ్మా లలితా... మాకెందుకమ్మా ఇవి...."

"బావుందండీ మీ తండ్రి కూతుర్ల మమకారం.... రేపు సంక్రాంతి పండగకి మనం కూడా తనతోపాటే కట్టుకోవాలని అది ఆశ పడింది...... దాని డబ్బుల్తోనే కదా కొంది. కాదనకండి...." "మా మంచి అమ్మ..." తల్లికి ముద్దిచ్చింది అర్థం చేసుకొందని. కూతురి భావం గ్రహించిన సూరి శాస్త్రి గారికి కన్నీళ్లు ఆగకపోయినా ఆకళ్లల్లో చిరుదర్పం.... కొరివి పెట్టే మనసులేని కొడుకుకన్నా మనసు వుండి ప్రాణమిచ్చే కూతురే మిన్న అన్పించింది.

"నేను స్కూలుకి వెళ్లొస్తా నాన్నగారూ.... వస్తానమ్మా..." నవ్వుతూ స్కూలు వైపు దారి తీసింది లలిత - పట్టు పరికిణీ మా నాన్నగారు కూడా తీసుకొచ్చేరని గర్వంగా చెప్పడానికి.

ఇన్నాళ్లూ పెద్దవాడ్ని చెయ్యాలని కొడుకు గురించి అహర్నిశలు శ్రమించిన తను.... ఇక నుండి కూతురి జీవితం ఎంతో ఉన్నతంగా ఉండాలే చూడాలని నిశ్చయించుకున్నారు సూరిశాస్త్రిగారు - స్కూలు కెళ్తున్న కూతుర్ని చూస్తూ.